13 DEC 2018

Sakshi

# 'మనూ'లో ముగిసిన శిక్షణ కార్యక్రమాలు



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, (చిత్రంలో) వీసీ అస్లాం ఫర్వేజ్, యూఎస్ కాన్సులేట్ అధికారులు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్ పేరిట నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు ముగిశాయి. ఈ శిక్షణలో పాల్గొన్న 77 మంది విద్యార్థులకు గచ్చిబౌలిలోని యూనివర్సిటీ క్యాంపస్‌లోని సీఎస్ఈ కోచింగ్ అకాడమీలో సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సులేట్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఫెలో రాబిన్ వి.క్యాథి, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ మహ్మద్ అస్లాం ఫర్వేజ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఎనిమిది వారాల పాటు నిర్వహించే కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్ శిక్షణ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 24న ప్రారంభించారు. యూఎస్ కాన్సులేట్ సహకారంతో ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులకు అందించాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంగ్లిష్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.హసీబుద్దీన్ ఖాద్రీ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ మహ్మద్ యూసూఫ్ ఖాన్, కాన్సులేట్ అధికారి సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Eenadu



కోర్సు పూర్తిచేసిన విద్యార్థులతో వీసీ అస్లంపర్వేజ్ తదితరులు

## స్వల్పకాలిక కోర్సు విద్యార్థులకు ధ్రువపత్రాలు

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్ పేరిట నిర్వహించిన 8 వారాల స్వల్పకాలిక కోర్సు ముగిసింది. యూఎస్ కాన్సులేట్ జనరల్ సహకారంతో నిర్వహించిన ఈ కోర్సులో 77 మంది విద్యార్థులు పూర్తి చేయగా బుధవారం వారికి ధ్రువపత్రాలను అందజేశారు. యూఎస్ కాన్సులేట్ జనరల్ పబ్లిక్ ఎఫైర్స్ అధికారి ఆకాష్‌సూరి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. మాను వీసీ మహ్మద్ అస్లంపర్వేజ్, కాన్సులేట్ జనరల్ ఇంగ్లిష్ ల్యాంగ్వేజ్ ఫెలో రాబిన్.వి.కాథే, మాను ఆంగ్ల విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.ఎం.హసీబుద్దీన్‌ఖాద్రి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా.యూసఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.